# జేఎన్టీయూహెచ్ ఇన్‌చార్జి వీసీగా బాలకిష్టారెడ్డి బాధ్యతలు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) ఇన్‌చార్జి వైస్‌చాన్స్‌లర్‌గా వి.బాలకిష్టారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు రెక్టర్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం పలు విభాగాల డైరెక్టర్లు, విశ్వవిద్యాలయ అనుబంధ కాలేజీల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు. అనంతరం వైస్‌చాన్స్‌లర్ చొరవను అభినందిస్తూ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్ విశ్వవిద్యాలయం లక్ష్యాల సాధనకు తమ వంతు పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు.



**బాలకిష్టారెడ్డిని అభినందిస్తున్న రెక్టర్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు**

# విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి



**బాలకిష్టారెడ్డితో రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు**

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జే ఎన్‌టీయూ హెచ్ అభివృద్ధికి సమష్టిగా కృషి చేద్దామని ఇన్‌ఛార్జి ఉపకులపతి బాలకిష్టారెడ్డి అన్నారు. శనివారం ఆయన బాధ్యతలు తీసుకొని రెక్టార్ డాక్టర్ కె.విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, అన్ని విభాగాల డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. వర్సిటీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న గుర్తింపును రెట్టింపు చేసే బాధ్యతను ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలన్నారు. ఇందుకోసం సహాయసహకారాలు అందిస్తానని చెప్పారు. విభాగాల వారీగా సమాచారాన్ని తెలుసుకున్నారు. అధికారులు, బోధన, బోధనేతర ఉద్యోగులు పుష్పగుచ్ఛాలతో ఆయనకు అభినందనలు తెలిపారు.

# జేఎన్‌టీయూ హెచ్ ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్‌గా డాక్టర్ వి. బాలకిష్టా రెడ్డి

■ శుభాకాంక్షలు తెలిపిన పలువురు జేఎన్‌టియు అధికారులు








**కూకట్ పల్లి, డిసెంబర్ 07, (నవభూమి ప్రతినిధి) :** జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్‌టీయూహెచ్) ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్‌గా డాక్టర్ వి. బాలకిష్టా రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రెక్టర్ డాక్టర్ కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల డైరెక్టర్లు, విశ్వవిద్యాలయ అనుబంధ కాలేజీల ప్రిన్సిపాల్స్ తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు తమ విభాగాల్లో జరుగుతున్న ప్రస్తుత కార్యక్రమాలు, తదుపరి అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలపై ప్రాథమిక సమాచారం ఇచ్చారు. తమ విభాగాల్లో ఉన్న మెరుగుదలకు అవసరమైన చర్యలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ జేఎన్‌టీయూహెచ్ ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు మనం కృషి చేయాలన్నారు. అన్ని విభాగాలు సమర్థవంతంగా పని చేసేలా చూసేందుకు తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. వచ్చే రోజుల్లో అన్ని కార్యక్రమాలను సమీక్షించేందుకు నా పూర్తి సహాయాన్ని అందిస్తానన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ఏ మార్పు కావాలన్నా, ఏ ప్రగతికి అవసరమైన సహాయం కావాలన్నా అందిస్తానన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్ వైస్ చాన్సలర్ చొరవను అభినందిస్తూ, విశ్వవిద్యాలయం లక్ష్యాల సాధనకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

# జేఎన్టీయూహెచ్‌వీసీగా బాలకిష్టా రెడ్డి



బొకే ఇస్తున్న అధికారులు

దిశ, కూకట్‌పల్లి: జేఎన్టీయూహెచ్‌వీసీగా డాక్టర్‌వీ బాలకిష్టా రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. వీసీని వర్సిటీ రెక్టార్‌డాక్టర్‌విజయ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్‌వెంకటేశ్వర రావు, వివిధ విభాగాల డైరెక్టర్లు, అనుబంధ కళాశాలల ప్రిన్సిపాళ్లు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డైరెక్టర్లతో వీసీ సమావేశం నిర్వహించారు. యూనివర్సిటీ అభివృద్ధికి సహకారం అందిస్తానన్నారు. అన్ని విభాగాల డైరెక్టర్లు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూహెచ్ వీసీగా

# డాక్టర్ వి.బాలకిష్టారెడ్డి బాధ్యతల స్వీకరణ

**నవతెలంగాణ-కేపీహెచ్‌బీ**



జేఎన్‌టీయూహెచ్ ఇన్‌చార్జ్ వైస్ చాన్సలర్‌గా డాక్టర్ వి.బాలకిష్టారెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రెక్టర్ డాక్టర్ కె.విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, వివిధ విభాగాల డైరెక్టర్లు, విశ్వవిద్యాలయ అనుబంధ కాలేజీల ప్రిన్సిపాల్స్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు తమ విభాగాల్లో జరుగుతున్న ప్రస్తుత కార్యక్రమాలు, తదుపరి అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలపై ప్రాథమిక సమాచారం ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ తన సహకారం అందిస్తానని చెప్పారు. అన్ని విభాగాలు సమర్థవంతంగా పనిచేసేలా కృషి చేస్తామన్నారు. వచ్చే రోజుల్లో అన్ని కార్యక్రమాలనూ సమీక్షించేందుకు తన పూర్తి సహాయాన్ని అందిస్తానన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం ఏ మార్పు కావాలన్నా, అవసరమైన సహాయం కావాలన్నా అందిస్తానన్నారు. జేఎన్‌టీయూహెచ్‌ను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అందరం కలిసి కృషి చేయాలన్నారు. డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్ వైస్ చాన్సలర్ చొరవను అభినందిస్తూ, విశ్వవిద్యాలయం లక్ష్యాల సాధనకు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.